జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

- ప్రజారోగ్య పరిరక్షణే వైఎస్సార్ సీపీ లక్ష్యం
- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వం బాధ్యతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. మొగల్తూరు మండలం జగన్నాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసాదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాలకు వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య సురక్షలో మధుమేహం, బీపీ, హిమోగ్లోబిన్, డెంగీ, మలేరియా, శరీర ఉష్ణోగ్రత తదితర పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వైద్య సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలన్నారు. దేశం, రాష్ట్రంలోనూ ఇటువంటి కార్యక్రమం మునుపెన్నడూ జరగలేదన్నారు. పేద ప్రజలు ఆరోగ్యం విషయంలో ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య వివరాలను నమోదు చేసుకుని అవసరమైన వారికి వైద్యం అందంచడమే ఈ బృహత్తర కార్యక్రమం ముఖ్య లక్ష్యమని ఆయన అన్నారు.


మొగల్తూరు మండలం జగన్నాథపురంలో జరిగిన వైద్యశిబిరంలో షుగర్ టెస్ట్ చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు


పాలకొల్లు మండలం అగర్తిపాలెంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరంలో పాల్గొని ఓపీ షీట్ అందజేస్తున్న ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి


యలమంచిలి మండలం అడవిపాలెంలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి

వైద్య సిబ్బంది, వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఆరోగ్యశ్రీ వల్ల కలిగే ఉపయోగాలను తెలియని వారికి అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, ఎంపీటీసీ మంతెన సూర్యనారాయణరాజు, గ్రామ సర్పంచ్‌లు సరిపల్లి శ్రీలక్ష్మి, పులపర్తి సూర్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు అల్లూరి రంగరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి ఏసుబాబు, అంద్రాజు చల్లారావు, నడింపల్లి సుబ్బరాజు, తోటకూర శివరామరాజు, తిరుమాని సుబ్బారావు, బర్రె నరసింహారావు, పైడి రత్నరాజు, దొంగ నాగముని, రేవు రాంబాబు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదలంతా ఆరోగ్యంగా జీవించాలి

పాలకొల్లు అర్బన్: పేదలంతా ఆరోగ్యంగా జీవించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గ్రామంలోనూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి తెలిపారు. పాలకొల్లు మండలం అగర్తిపాలెంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో డాక్టర్లు సుధీర్, లీనా సుప్రియ, నవ్యజీవన్ 256 మందిని పరీక్షించి మందులు అందజేశారు. వీరిలో ముగ్గురికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించి ఆరోగ్యశ్రీకి సిఫార్సు చేశారు. అలాగే 156 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 112 మంది కళ్ల జోళ్లు అవసరమని గుర్తించి ఉచితంగా కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ కావలి లక్ష్మీకుమారి, ఉప సర్పంచ్ గూడూరి శేషవేణి, తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు, ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ కాటూరి మాణిక్య వైభవతి, కార్యదర్శి కోట బులిరాజు, వైఎస్ ఎంపీపీ పడవల సునీల్‌బాబు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, పార్టీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, సచివాలయ కన్వీనర్ మైలాబత్తుల బన్నీ, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాకారమే జగనన్న లక్ష్యం

యలమంచిలి: ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాకారమే సీఎం జగనన్న లక్ష్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. నియోజకవర్గంలోని అడవిపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎవరికి ఎటువంటి ఆరోగ్య సమస్య ఎదురైనా, దురదృష్టవశాత్తూ ప్రమాదానికి గురైనా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం పొందవచ్చునన్నారు. ఆరోగ్య సమస్య ఎదురైన వెంటనే ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచే 104కు కాల్ చేస్తే కాల్ సెంటర్ అధికారి మీ వివరాలు నమోదు చేసుకుని మీ సమస్య తెలుసుకుని ఏ ఆసుపత్రికి వెళ్లాలో కూడా వివరిస్తారన్నారు. మీరు అక్కడికి వెళ్లడానికి వాహనం పంపుతారన్నారు. అంతటితో ఆగకుండా ఆసుపత్రికి కూడా సమాచారమిచ్చి, మీరు వెళ్లిన వెంటనే సత్వర వైద్యం అందేలా చర్యలు తీసుకుంటారన్నారు. ప్రజలంతా ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా జగనన్న సురక్ష ఆరోగ్య కార్యక్రమం ద్వారా తక్షణ వైద్యం పొందాలన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించిన జగనన్నకు మనమంతా కృతజ్ఞతగా ఉందామని గోపి కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, పార్టీ గ్రామ కమిటీ గౌరవాధ్యక్షుడు తోట రామకృష్ణ, నాయకులు గవర సర్వేశ్వరరావు, సిర్రా నాగరాజు, గంజి నరసింహారావు, విస్సా అప్పారావు, గుర్రాల వెంకట్రావు, పెచ్చెట్టి కృష్ణాజీ, దేగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నరసాపురంలో బ్లాక్ డే


అంబేద్కర్ సెంటర్‌లో ఆందోళన చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

నరసాపురం: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం నరసాపురంలో బ్లాక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐటీయూ నాయకులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ నూతన వ్యవసాయ కార్మిక చట్టాలను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ లఖింపూర్‌లో ఉద్యమం చేస్తున్న రైతుల మృతికి కారణమైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడిపై చర్యలకు డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. మోదీ సర్కార్ రైతుల విషయంలో కర్కశంగా వ్యవహరిస్తోందని అన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పొన్నాడ రాము, గుత్తుల రామచంద్రుడు పాల్గొన్నారు.

రైసింగ్ సేవా సంస్థ ఆధ్వర్యాన దుప్పట్ల పంపిణీ


పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రైసింగ్ సేవా సంస్థ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: జేసీఐ పాలకొల్లు రైసింగ్ సేవా సంస్థ ఆధ్వర్యాన మంగళవారం పోడూరు మండలం జిన్నూరు శివాలయం వద్ద పేదలకు 400 దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కావలి మౌని మాట్లాడుతూ తమ సేవా సంస్థ ద్వారా పేదలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను చూసి దాతలు రేపాక లక్ష్మణరావు కుమారులు దుప్పట్లు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో రైసింగ్ సభ్యులు మీనా మణిదీప్తి, కారుమూరి సబిత, కె.ప్రదీప్, హరీష్, కౌశిక్, విష్ణు, ఆనంద్, ప్రవీణ్, జానకిరామ్, ప్రకాష్ వేణు, అద్దేపల్లి రామారావు, రేపాక కామేశ్వరరావు పాల్గొన్నారు.

డిస్కస్‌త్రోలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని


విద్యార్థిని నాగ రిషితను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ తదితరులు

నరసాపురం రూరల్: ఇటీవల పెద తాడేపల్లి భారతీయ విద్యాభవన్స్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ సెలెక్షన్స్‌లో నరసాపురం మండలం ఎల్బీచర్ల హైస్కూల్ విద్యార్థిని కె.నాగ రిషిత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి డిస్కస్‌త్రో పోటీలకు ఎంపికై నట్లు ప్రధానోపాధ్యాయుడు పి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం హైస్కూల్ ఆవరణలో విద్యార్థినికి అభినందన సభ నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు కేవీ శేఖర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి అండర్ 14 డిస్కస్‌త్రో అథ్లెటిక్స్ సెలక్షన్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన నాగ రిషిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు చెప్పారు. విద్యార్థినికి అభినందనలు తెలిపిన వారిలో స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ కె.రామకృష్ణ, సర్పంచ్ గుబ్బల యమునా భాను మూర్తి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

నేడు అరట్లకట్టలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

పాలకొల్లు అర్బన్: మండలంలోని అరట్లకట గ్రామ సచివాలయ ఆవరణలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) వైద్య శిబిరాన్ని సందర్శించనున్నట్లు పేర్కొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

పెంటపాడు: మండలంలో ఈనెల 5న అలంపురం వెంకటరమణ సేవాఛారిటీ ఆసుపత్రిలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్టు ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. రాజమండ్రి జీఎస్ఎల్ ఆసుపత్రికి చెందిన ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు, జనరల్ సర్జన్, చర్మ వ్యాధుల నిపుణలు, ఊపిరితిత్తుల వైద్యనిపుణులు, చెవి, ముక్కు, గొంతు నిపుణులు రానున్నట్లు తెలిపారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్ నేడు గూడెం రాక

తాడేపల్లిగూడెం: ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు బుధవారం తాడేపల్లిగూడెం రానున్నారు. వైఎస్ఆర్ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవర్ స్టేట్ అవర్ లీడర్ ప్రోగ్రాంలో పాల్గొననున్నారు. కార్యక్రమం అనంతరం డాక్టర్ వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి చేరుకొని రాత్రికి అక్కడే బస చేస్తారు. గురువారం ఉదయం అమలాపురం వెళతారు.

రూ.7.28 కోట్లతో అభివృద్ధి

- ఆచంట నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభోత్సవాలు
- ఎంపీలు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు చేతుల మీదుగా పనుల ప్రారంభం

పెనుమంట్ర: ఆచంట నియోజకవర్గంలో రూ.7.28 కోట్లతో చేపట్టి, పూర్తిచేసిన అభివృద్ధి పనులను మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యాన వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. పెనుమంట్ర మండలంలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన పలు భవనాలు, సిమెంట్ రోడ్లను మిథున్‌రెడ్డితో పాటు రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ, వంకా రవీంద్రనాథ్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తదితరులు ప్రారంభించారు. ఆలమూరులో రూ.27.05 లక్షలతో నిర్మించిన ఆస్పత్రి భవనాన్ని, ఏలేటిపాడులో రూ.69.03 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్ర భవనాలను, సిమెంట్ రోడ్లను, సత్యవరంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, వెలగలేరులో రూ.58 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రెయిన్లు, నెగ్గిపూడిలో రూ.22.08 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని, మార్టేరులో భారతీయ విద్యా భవన్స్ రూ.35 లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్‌ను, కోడేరు రోడ్డులో రూ.28 లక్షలతో గ్రామ పంచాయతీ నిర్మించిన బస్ షెల్టర్, షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను ఈ సందర్భంగా ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, రాజమహేంద్రవరం రుడా చైర్‌పర్సన్, నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలారెడ్డి, పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఈది అనిత, విద్యా మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, పెన్మెత్స విశ్వనాధరాజు, సర్పంచ్‌లు మేడపరెడ్డి వెంకటరమణ, కర్రి ముని రామకృష్ణారెడ్డి, చదలవాడ సునీత, కొవ్వూరి మధువాణి, మట్టా కుమారి, మామిడిశెట్టి ధనలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు పలివెల ఆశాలత, జి.ఈశ్వరుడు, కర్రి లక్ష్మి, పెనుగొండ లక్ష్మి, కర్రి అనురాధ, గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కరరెడ్డి, తమనంపూడి కోదండరామారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.


వెలగలేరులో శిలాఫలకం ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీలు మిథున్‌రెడ్డి, సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ తదితరులు

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు

పెనుగొండ: వడలి చాకిరేవు పుంత జగనన్న కాలనీ రహదారి నిర్మాణానికి కృషి చేసిన మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో పలు తీర్మానాలను ఆమోదించారు. రహదారి పొడవునా విద్యుత్ దీపాలు వెలిగించాలని, అంతర్గత రహదారుల నిర్మాణాలు చేపట్టాలని తీర్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ పెద్దిరాజు, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి గణేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అచ్యుత రామకృష్ణ పాల్గొన్నారు.


వడలిలో గ్రామసభకు హాజరైన లబ్ధిదారులు

పెనుగొండలో..

పెనుగొండలో సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ ఆధ్వర్యాన గ్రామసభ నిర్వహించి పలు తీర్మానాలను ఆమోదించారు. పలు అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సీహెచ్‌వీఎస్ రెడ్డి, డీఎం మహంతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్ పాస్‌ల పంపిణీ

ఇరగవరం: విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలతో పాటు దాతల సహకారాన్ని వినియోగించుకోవాలని మండలంలోని లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ కాకర్ల వేణుబాబు అన్నారు. మంగళవారం రేలంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థినీ, విద్యార్థులకు తణుకు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చిట్టూరి సుజాత వారి ఆర్థిక సహాయంతో తణుకు ఆర్టీసీ వారు ఉచితంగా బస్ పాస్‌లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంఏ కోఆర్డినేటర్ కోరిపల్లి వివి సత్యనారాయణ, క్లబ్ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు తిర్రే రవీంద్ర కొప్పిసీడి సుబ్బారావు, డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన హర్షణీయం

యలమంచిలి: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాల వారీగా జనగణనకు అమోదం తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడమే కాక దానికి చట్టబద్ధత కల్పించడం హర్షణీయమని ఆల్ ఇండియా బీసీ జాతీయ సంఘం అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కాంభొట్లపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన బీసీ సంక్షేమ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టి అధికారికంగా పబ్లిష్ చేయడానికి సిద్ధమైందన్నారు. అలాగే ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కూడా గణన పూర్తయిన తర్వాత బహిర్గతం చేయాలని ఆయన కోరారు. బీసీల్లో ఉన్న అన్ని కులాలవారు కుల ప్రస్తావన చేయకుండా తామంతా బీసీ కులం అని చెప్పుకుంటే రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగంలో మరింతగా వాటా పెరుగుతుందన్నారు. శాసనసభ, పార్లమెంట్ స్థానాల్లో కూడా మన సంఖ్య పెరుగుతుందన్నారు.


బీసీ కులగణనకు అసెంబ్లీ తీర్మానం కాపీని చూపుతున్న గూడూరి వెంకటేశ్వరరావు

కనుక బీసీ కులాలన్నీ ఏకం కావాలని ఆయన కోరారు. అప్పుడే వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మనకిచ్చే సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కండిబోయిన సుబ్రహ్మణ్యం, కాంభొట్లపాలెం సర్పంచ్ అనిశెట్టి మల్లిక నవీన్, కెల్ల పెద్దిరాజు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, వరలక్ష్మి, మొబీనా తదితరులు పాల్గొన్నారు.

బంధువులే భూమిని కబ్జా చేశారు

మొగల్తూరులో వృద్ధురాలి ఆవేదన

మొగల్తూరు: మొగల్తూరు గ్రామానికి చెందిన దీపాటి లక్ష్మమ్మ తనకు చెందిన 26 సెంట్ల భూమిని బంధువులే అక్రమంగా కబ్జా చేశారని ఆరోపిస్తోంది. ఈ మేరకు మంగళవారం నక్కావారిపాలెంలో ఆమె విలేకర్లతో మాట్లాడింది. గ్రామంలోని ఆర్ఎస్ఆర్ నెంబరు 364-19లో తన పూర్వీకుల నుంచి తనకు సంక్రమించిన 28 సెంట్ల భూమిలో తాను నివసిస్తున్నానని, అయితే కరోనా సమయంలో తాను ఏర్పాటు చేసుకున్న గుడిసె ఛిద్రమవ్వడంతో కుమారుని ఇంటికెళ్లానని చెప్పింది. ఆ సమయంలో తన సమీప బంధువు ఇంజేటి భూదేవి, ఆమె కుమారులు తన భూమిని కబ్జా చేశారని తెలిపింది. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరింది.


ఫిర్యాదు ప్రతిని చూపుతున్న వృద్ధురాలు దీపాటి లక్ష్మమ్మ

ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు యువత

ఆకివీడు: యువతను ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని నగర పంచాయతీ వైస్ చైర్మన్ పుప్పాల పండు చెప్పారు. స్థానిక మాదివాడలోని అంబేడ్కర్ యువజన సంఘానికి అంబటి రమేష్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్‌ను మంగళవారం అందజేశారు. సంస్థ చైర్మన్ మాజీ ఎంపీటీసీ రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి యువత అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. తమ సంస్థ ద్వారా క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఇతర క్రీడల్లో ఆసక్తి చూపుతున్న యువతకు కిట్లు, క్రీడా దుస్తులు, షూ వంటివి అందజేస్తున్నట్లు చెప్పారు. యువత ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణాన్ని కేటాయించిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజుకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు.


అంబేడ్కర్ యువజన సంఘానికి వాలీబాల్ కిట్‌ను అందజేస్తున్న ఆకివీడు నగర పంచాయతీ వైస్ చైర్మన్

డాక్టర్ వినయ్‌కు అభినందనలు

భీమవరం(ప్రకాశం చౌక్): వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీగా నియమితులైన ప్రముఖ ఈఎన్‌టీ డాక్టర్ యర్రంశెట్టి వినయ్‌కుమార్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ డాక్టర్ వినయ్‌ను అభినందించి డాక్టర్స్ విభాగం నుంచి పార్టీకి మంచి సేవలు అందించాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలన్నారు. శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజును వినయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మోషేన్‌రాజు డాక్టర్ వినయ్‌ను అభినందించారు. పార్టీకి మంచి సేవలు అందించాలని సూచించారు.


డాక్టర్ వినయ్‌ను అభినందిస్తున్న శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

దూర ప్రాంతాలకు వెళ్లి పింఛన్ల అందజేత

తణుకు అర్బన్: తణుకుకు చెందిన వలంటీర్లు దూర ప్రాంతాలకు వెళ్లి మరీ పింఛన్ అందించడంతో పింఛన్ దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 6వ వార్డుకు చెందిన మార్లపూడి సుందరి అనారోగ్య సమస్యలతో మంగళగిరిలోని ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయించుకుని అక్కడే బంధువుల ఇంట్లో ఉన్నారు. సదరు వార్డు వలంటీరు దిర్సిపో కిషోర్ మంగళవారం మంగళగిరి వెళ్లి లబ్ధిదారునికి పింఛన్ అందజేశారు. అలాగే వీరభద్రపురానికి చెందిన మల్లిపూడి అప్పారావు అనారోగ్యంతో కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వలంటీరు రాచర్ల ప్రీతి కాకినాడ వెళ్లి పింఛను అందజేసింది. దీంతో జగనన్న ప్రభుత్వ పనితీరు బాగుందని లబ్ధిదారులు చెబుతున్నారు.

వలంటీర్ సేవలు అభినందనీయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ పింఛన్ తీసుకోలేని పరిస్థితులు ఉన్న ఇరువురికి గుంటూరు వెళ్లి వలంటీర్ పింఛన్లు అందజేసి రావడం అభినందనీయమని 18వ వార్డు ఇంచార్జి శివకుమార్, గృహసారథులు వలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న తాళ్ళముదునూరుపాడుకు చెందిన మేక సుందరమ్మ, విల్లూరి సుజాత అనే ఇద్దరు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న వలంటీర్ నూకపల్లి వెన్నల గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి ఇరువురికి పింఛన్‌లు అందజేసింది.


కాకినాడ ప్రభుత్వాస్పత్రికి వెళ్లి పింఛన్ అందిస్తున్న వలంటీర్ ప్రీతి

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం పట్టణాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని భీమవరం మునిసిపల్ కమిషనర్ ఎం.శ్యామల అన్నారు. మంగళవారం స్థానిక పురపాలక సంఘంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణాన్ని సుందరీకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భీమవరం పురపాలక సంఘంలో పెండింగ్ పనులు వెంటనే పూర్తిచేయాలని, వర్క్ ఆర్డర్లు ఇచ్చి పనులు ప్రారంభం కానివి వెంటనే మొదలు పెట్టాలని సూచించారు. పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈ పి.త్రినాథ్‌రావు, ఏసీపీ పి.గౌరు, డీఈ కె.అప్పలరాజు, డీఈ శ్రీనివాస్, రెహమన్, ఏఈలు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాల్లో గ్రామసభలు

వీరవాసరం: మండలంలోని గ్రామ సచివాలయాల వద్ద మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, తాగునీరు తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వం చేపడుతోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామ సభల్లో ఆయా సిబ్బంది వివరించారు. గ్రామస్తుల పేర్కొన్న అంశాలతో గ్రామ తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదింపజేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో గూడూరి ఓంకారం, గెడ్డం భారతి, చికెలే మంగతాయారు, వీరవల్లి శ్రీనివాసరావు, బీసెట్టి లక్ష్మి, నల్లమల్లి వేణుక,దాసరి మహాలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేఆర్ కళాశాల డైరెక్టర్‌గా జగపతిరాజు

సాక్షి, భీమవరం: స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్‌గా ఎం జగపతిరాజును నియమిస్తూ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్‌వర్మ ఆదేశాలు జారీ చేశారు. జగపతిరాజు 42 ఏళ్లుగా ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో అధ్యాపకునిగా, సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా పనిచేసి ఐదేళ్ల క్రితం కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. గత నెల 30న పదవీ విరమణ చేశారు. జగపతిరాజు సేవలను గుర్తించి డైరెక్టర్‌గా నియమించారు. జగపతిరాజును పలువురు అభినందించారు.

7న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ తెలిపారు.